Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 277 పేజీలు 8 వెల : 5 మంగళవారం 14 ఏప్రిల్ 2026

శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

తండ్రి చనిపోతే సిఎంకోసం పైరవీలు

మంత్రి అచ్చన్నాయుడు విమర్శలు

అమరావతి: శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించు కున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్దాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

డేటా వినియోగంపై బాబు ప్రత్యేక దృష్టి

డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాట్ు ÷నాన్స్, ఎ÷-లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రపతితో మంత్రి నారా లోకేశ్ భేటీ

దిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు.

భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

హైదరాబాద్,ఏప్రిల్13(ఆర్ఎన్ఎ): ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి
రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది.

ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం.

తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ÷ల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం.

తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు

భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలు కావడంతో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరుకుంది. హోర్మూజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు డీలాపడ్డాయి. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మరింత పతనమైంది. ఇన్ని వ్యతిరేకతల నేపథ్యంలో సోమవారం సూచీలు నష్టాలతో ప్రారంభమయ్యాయి. నష్టాలతోనే రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (76,794)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 1600 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే ఉదయం భారీ నష్టాలను చవి చూసిన సూచీలు మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 702 పాయింట్ల నష్టంతో 76,847 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 207 పాయింట్ల నష్టంతో 23,842 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా, వోల్టాస్, సోలార్ ఇండస్ట్రీస్, అదానీ పవర్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఐచర్ మోటార్స్, చోలా ఇన్వెస్ట్‌మెంట్, మారుతీ సుజుకీ, నిప్పాన్, ఏపీఎల్ ఆపోలో మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 307 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 330 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 93.38గా ఉంది.

గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు

హైదరాబాద్: గ్యాస్ సరఫరాలో గృహ వినియోగదారులకి ఎటువంటి ఇబ్బంది రాకుండా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నిరంతరం మానిటరింగ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్యాస్ సిలిండర్ల ను అక్రమ నిల్వ, పక్కదారి పట్టించే వారిపై అధికారులు నిఘా ఉంచి, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా పక్రియ నిబంధనల ప్రకారం సకాలంలో జరిగేందుకు బుకింగ్స్ / డెలివరీలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఆయా ఏజెన్సీ లతో రోజువారీగా చెక్ చేస్తున్నారు. గత నెల రోజులుగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, మరో 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 1 కోటి 50 లక్షలు ఉన్నది. ఈ సందర్భంగా 2,089 కేసులు నమోదు చేశారు. వీరిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వ, తరలింపు, డెలివరీ లో జాప్యంపై రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్:1967 కు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం సూచించింది.

మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

హైదరాబాద్: మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళాలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ పక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు

దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు.

దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

ఖమ్మం: సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

మహిళలంటే బిజెపికి చిన్నచూపు

హైదరాబాద్: సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటివరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయజనతా పార్టీ అధ్యక్షురాలి గా ఒక్క మహిళ నియామకంజరగలేదని సిఎం రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ది ఉందో అర్థమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలుదక్షణాది రాష్ట్రాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం.. అన్నారు. మా ఎంపిలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా పోరాడుతారని సిఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్ లో బిల్లును ఎలా ఆమోదిస్తారోచూస్తాం.. 60యేళ్లలోమహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రెటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు..స్వాతంత్య్రం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లుకల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ దే.. అన్నారు. యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతు లుగానిలబడాల్సివస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు,1976 లో 542సీట్లకుపెంచారు..తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి...తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు, ఎపీకి175శాసన సభ సీట్లు పెరిగాయి.. స్థూల
ఉత్పత్తిలోఅత్యధికంగాభాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదిక సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు. సీట్ల పునర్విజభన పైన అఖిల పక్ష సమావేశంతో పాటు అన్ని సంస్థలతోసంప్రదింపులు చేయాలి.. పార్లమెంటులోపునర్విభజన పైన చర్చించాలి.. నిపుణులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.. అన్ని అసెంబ్లీల్లో చర్చకు పెట్టి పార్లమెంటులో ఆమోదించి నిర్ణయం తీసుకోవాలి.. 2028 మార్చి వరకు ఈ పక్రియను పూర్తి చేయొచ్చు...హడావుడి గా చేసి దేశంలో దక్షణ, ఉత్తరాది మధ్యగ్యాప్ పెంచొద్దని సిఎం రేవంత్ డిమాండ్ చేశారు.

మహనీయులు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్:భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ గారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు ఆయన నిరంతరాయంగా కృషి చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును తనముందుచూపుతో ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారు భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు. అణగారిన వర్గాల ప్రజల హక్కులకు అంబేద్కర్ గారు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాకారానికి మనమంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ప్రజాప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ అమలు చేయటంతో పాటు రాష్ట్రంలో దళిత, గిరిజన వర్

ఉత్తేజిత దినపత్రిక

నూతన తహశీల్దార్‌గాఅబ్దుల్ వాహబ్ బాధ్యతల స్వీకరణ

నందవరం(ఉత్తేజిత న్యూస్)

మండల నూతన తహశీల్దార్‌గా అబ్దుల్ వాహబ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ ఎమ్మిగనూరు కి బదిలీ కావడంతో, వారి స్థానంలో ప్రభుత్వం వీరిని నియమించింది.బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన తహశీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది, పలువురు రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ.మండల వ్యాప్తంగా రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా భూ సమస్యలు,పట్టాదారు పాసు పుస్తకాలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని, కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.
మండలంలో అక్రమ ఇసుక రవాణా, భూ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తానని, ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, విఆర్వోలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్ బాలుడిని చితకొట్టిన వైసీపీ నేత కొడుకు...!

మైనర్ బాలునిపై ఓ యువకుడి పైశాచిక ఆనందం.
వీడియో తీసి ఫేస్ బుక్కులో అప్లోడ్ చేసిన వైనం.
సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మైనర్ పై బెల్ట్ తో దాడి.
జరిగిన సంఘటనపై మండిపడుతున్న కుటుంబ సభ్యులు.

నంది కొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 13 :

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో గత మూడు రోజుల క్రితం మైనర్ బాలుడిపై ఓ యువకుడు బెల్టుతో దాడి చేస్తూ పైశాచిక ఆనందం పొందడం సోషల్ మీడియా లో వైరల్ కావడంతో పట్టణంలో తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే పట్టణంలోని శాంతి టాకీస్ ఏరియాలో నివసిస్తున్న నందికొట్కూర్ ఆర్టీసీ డిపో నందు సెక్యూరిటీ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బాబు కుమారుడు బబ్లు అలియాస్ రానా అతని స్నేహితులు పావురాల పెంపకం చేపట్టడం జరుగుతుంది. ఆ పావురాల స్థావరం దగ్గరికి మైనర్ బాలుడు మోహిజ్ (12) అనే బాలుడు వెళ్ళగా అక్కడే ఉన్న రానా మోహిజ్ ను గది లో బంధించి బెల్టుతో ఇష్టానుసారంగా చితక్కొడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న సమయంలో అతని స్నేహితులు వీడియో తీసి వైరల్ చేశారు. దీంతో బబ్లు అలియాస్ రానా పైశాచిక

ఆనందం పొందారు. ఈ వీడియోను చూసిన కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ
బబ్లు రానా ఇంటి పైకి దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తుంది. ఈ ఘటనలో వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అనుచరుడిగా పట్టణంలో పేరుపొందిన ఆర్టీసీ ఉద్యోగి బాబు కుమారుడైనందున బాధిత కుటుంబ సభ్యులను బెదిరించినట్లు సమాచారం. బాధితుడు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణంలోని ప్రజాసంఘాల నాయకులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బైక్ ప్రమాదం. ఉపాధ్యాయులలకు తీవ్ర గాయాలు

ఆత్మకూరు ఉత్తేజిత కొత్తపల్లి:

ఈరోజు ఉదయం శివపురం గ్రామము దగ్గర లో శివపురం ్లూనూ ఉపాధ్యాయుల్ూ. ఖాజా మొహిద్దిన్ ష్ట్రఅఅఒఱ ూూ, షహేన్షా ఫిజికల్ సైన్స్ ూూ లకు యాక్సిడెంట్ జరగడం వల్ల ఖాజా మొహిద్దిన్ సార్ కి తీవ్ర గాయాలు అయ్యాయి మెరుగైన చికిత్స కొరకు ఇద్దరిని ఖ×మీ కర్నూల్ హాస్పిటల్ కి తీసుకోవడం జరిగింది.

రంగాపురంలో అధిక రేట్లతో టిఫిన్ అమ్మకాలు

బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :

ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని కొన్ని హోటల్స్ యజమానులు టిఫిన్ రేట్లను అమాంతంగ పెంచారని గ్రామస్తులు సోమవారం విలేకరులకు తెలిపారు.గ్రామస్తులు మాట్లాడుతూ... గతంలో ఇడ్లీ పూరి దోష మరియు ఇతర వాటికి 20 నుండి 30 రూపాయల మేర తీసుకునేవారని వారన్నారు. కానీ ప్రస్తుతం వాటి రేట్లు 50 నుండి 60 రూపాయల మేర వసూలు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు హోటల్ యజమానులను రేట్లు ఎందుకు అమాంతంగా పెంచారని అడగగా, అందుకు హోటల్ యజమానులు బదిలీస్తూ ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధం జరుగుతుండడంతో వంట గ్యాస్ రావడం లేదని, గ్యాస్ షాటేజ్ ఉందని దీంతో రేట్లు ఎక్కువ పెంచామన్నారు.వంట గ్యాస్ షార్ట్ ఏజ్ ఒక పెద్ద అబద్ధమని,దాని వంకతో టిఫిన్ రేట్లను అమాంతంగా పెంచి లాభాలను పొందుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో పేద,మధ్యతరగతి,మద్దిలేటి స్వామి కి వెళ్లే భక్తుల జేబులకు చిల్లు పడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,టిఫిన్ రేట్లను పాత రేట్ల మాదిరిగానే హోటల్ యజమానులు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రేణిగుంట, తహసిల్దారుగా జి. శ్యామ్ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ...

రేణిగుంట, ఉత్తేజిత ఏప్రిల్ 13:

తిరుపతి జిల్లా రేణిగుంట మండల తహసిల్దారుగా జి. శ్యామ్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు మండల రెవెన్యూ యంత్రాంగం, వివిధ సంఘాల నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందిస్తానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఆర్.ఎస్.డి.టి దిలీప్, మండల సర్వేయర్ కరుణాకర్, శ్రీకాళహస్తి డివిజన్ విఆర్ఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. శంకర్, రేణిగుంట మండల విఆర్ఓ అధ్యక్షులు బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమంత్ ఉన్నారు. అలాగే కె. సుబ్రహ్మణ్యం, నలిని, రామ్మూర్తి, విఆర్ఓ దిలీప్, కార్యాలయ సిబ్బంది, విఆర్ఏలు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు నూతన తహసిల్దారుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 న మద్యనిషేధం అమలు చేయాలి! రాష్ట్ర ప్రభుత్వానికి స్టార్ కృష్ణ విజ్ఞప్తి!

రేణిగుంట, ఉత్తేజిత ఏప్రిల్ 13

రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 2 వ తేదీ గాంధీజీ జయంతి నాడు మద్యనిషేధం విధించినట్టుగానే ఏప్రియల్ 14 వ తేదీన కూడా రాష్ట్ర వ్యాప్తంగా మద్య నిషేధం అమలుచేసి, సహకరించి మన్ననలు పొందాలని స్టార్ కృష్ణ ప్రభుత్వానికి విన్నవించారు.

ప్రజా పోరాటానికి విజయం.. పద్మా నగర్‌కు శ్మశాన వాటిక మంజూరు..

రేణిగుంట ఉత్తేజితఏప్రిల్ 13.

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం, జి.పాళ్యం పంచాయతీ పరిధిలోని పద్మా నగర్ ప్రజల 35 ఏళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. గ్రామం ఏర్పడినప్పటి నుండి సరైన శ్మశాన వాటిక లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరంతర పోరాటం నేడు ఫలించింది.పోరాట నేపథ్యం:పద్మా నగర్‌లో సుమారు 35 ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలు, ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్జునవాడ శ్మశాన వాటికకు వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్య పరిష్కారం కోసం గత ఐదేళ్లుగా కమ్యూనిస్ట్ పార్టీ నేతృత్వంలో స్థానిక ప్రజలు సంఘంగా ఏర్పడి అనేక ధర్నాలు, పోరాటాలు నిర్వహించారు.ఒక ఎకరా భూమి మంజూరు:ప్రజా గొంతుకను వినిపిస్తూ చేసిన ఈ పోరాటానికి ప్రభుత్వం దిగివచ్చింది. పద్మా నగర్ గ్రామస్తుల కోసం ప్రత్యేకంగా ఒక ఎకరా (1 ూాఒతీవ) భూమిని శ్మశాన వాటిక కోసం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.గ్రామస్తుల హర్షం:తమ గ్రామానికి ప్రత్యేక శ్మశాన వాటిక మంజూరు కావడం పట్ల పద్మా నగర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయం కేవలం కమ్యూనిస్ట్ పార్టీ పోరాట పటిమ వల్లే సాధ్యమైందని, ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలమని ఈ సంఘటన నిరూపించిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు.

కమిషనర్ ఎన్. మౌర్య.

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 18 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా ఇందిరా మైదానం వద్ద టెంకాయల వ్యాపారం చేస్తూ వ్యర్థాలు అక్కడే వేయడంతో దుర్వాసన వస్తోందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, గాజువీధిలోని మా ఇంటి గోడను పగలగొట్టి నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, లక్ష్మీపురం వద్ద విద్యుత్ తీగలమీద చెట్టు కొమ్మలు పడి ప్రమాదకరంగా ఉంది పరిస్కరించాలని, అక్కారం పల్లి వద్ద పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని, లక్ష్మీపురం కూడలి అన్నపూర్ణ హోటల్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, హీరోహోండా షోరూం వద్ద రోడ్డు బాగుచేయాలని, శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద చెట్లు ఎక్కువగా ఉండడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

ఇంటర్లో స్కాలర్స్ జూనియర్ కాలేజ్ ర్యాంకుల పంట.

(ఉత్తేజిత ప్రతినిధి) వనపర్తి.

నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఐపీఈ 20 26 లో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గతం మాదిరిగా ఎంపీసీ బైపీసీ గ్రూపులలో స్కాలర్స్ కాలేజ్ విజయధ్వని మారు మ్రో గించింది . విజయం సాధించినస్కాలర్స్ విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి .ద్వితీయ సంవత్సరం బైపిసి లో బి మహాలక్ష్మి9 93 మార్కులు .అలీషా సాజి 992 సుస్మిత 991 బాంధవి990 మార్కులు సాధించారు. కే నరేంద్ర 992. కే శిరీష 991 .కే జయలలిత 969 మార్కులు సాధించారు అలాగే సీఈసీ లో టి శ్రావణి 771 మార్కులు సాధించి విజెత గా నిలిచారు.ప్రథమ సంవత్సరం బైపిసి లో డీ పల్లవి 437 . బి అక్షయలక్ష్మి 436. భవ్య శ్రీ 434. కే యామిని 434 .సాత్విక 434 .కే రాజేష్ 434 .432 ఇందు .432 అఖిలాండేశ్వరి .432 గేయ శ్రీ. 432 అఖిల మార్కులు సాధించారు. ఎంపీసీలో ఏ .బన్నీ 463. జి హర్షిత 462. శ్రీ వర్జిని 462 .దివ్యశ్రీ 460 మార్కులు సాధించగా సీఈసీలో ముస్కాన్ 406 మార్కులు సాధించి స్కాలర్స్ జూనియర్ కాలేజీ పేరు దశ దిశల విజయ దుందుబు లు మ్రోగేలా చేసిన విద్యార్థులను మరియు ఈ ర్యాంకులలో విజయం సాధించేందుకు ఎంతో సహకరించిన అధ్యాపక అధ్యాపకేతర బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్స్ ఏ. శ్రీధర్, బి .మధుసూదన్ గుప్తా తో పాటు డైరెక్టర్స్ డాక్టర్ పి జగదీశ్వర్. డాక్టర్ వరప్రసాదరావు .డాక్టర్ బి నాగేశ్వరరెడ్డి. డాక్టర్ ఎల్ సత్యనారాయణ రెడ్డిలు వీరిని పుష్యగుచ్ఛములతో అభినందించి హర్షం వ్యక్తం చేశారు

శ్రీ శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి హుండీ లెక్కింపు.... పెరిగిన ఆదాయ.

దేవస్థానం అధికారి సాయికుమార్ వెల్లడి.

నంది కొట్కూర్,ఏప్రిల్: 13:(ఉత్తేజిత ప్రతినిధి)

: రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి ఆలయ హుండీ లెక్కింపు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి సాయికుమార్ పర్యవేక్షణలో సోమవారం జరిగింది. తత్తూరు శ్రీ శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి జాతర సందర్భంగా దాదాపు ఆరు లక్షల మంది స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. మార్చి 26వ తేదీ న ప్రారంభమైన స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 4తేదీ తో ముగిశాయి. అయితే ఏప్రిల్ 2న తేదీన జరిగిన రథోత్సవ వేడుకలకు లక్ష మంది హాజరై భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 2025వ సంవత్సరం స్వామివారి ఆలయ హుండీ ఆదాయం రూ 11,21,770లు కంటే ఈ ఏడాది జరిగిన జాతర సందర్భంగా రూ 16,11,871లు రాగా ఆదాయము రూ 4,90,101లు వచ్చినట్లు ఈవో సాయికుమార్ వెల్లడించారు.

మాపియా నుండి ఇసుక ను కాపాడండి.

ఆంధ్రప్రదేశ్,, కడప జిల్లా,, రాజంపేట.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు.... కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, హత్యారాల ఽ టంగుటూరు చెయ్యేరు నది, ఇసుక రీచ్ లో అక్రమంగా ఇసుక మాపియా.పట్టించుకోని రెవిన్యూ ఽ మైనింగ్ ఽ ప్రభుత్వ అధికారులు.నెల్లూరు లో వైస్సార్ పార్టీ మరియు జమ్మలమడుగు బీజేపీ పార్టీ మరియు రాజంపేట టీడీపీ పార్టీ ఽ జనసేనా నాయకులు ఆధ్వర్యంలో విచ్చలవిడిగా ఇసుక మాపియా.టంగుటూరు ఽ హత్యారాల ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగించి అధిక లోడు లారి టిప్పర్ల తో పక్క జిల్లా మరియు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తు లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న కాని, ప్రభుత్వ అధికారులు వాళ్లపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం గా ఉన్నారు.ఏపీ సీఎం గారు... మీరైనా స్పందించి మాపియా నుండి ఇసుక ను కాపడాలని ప్రజలు కోరుతున్నారు.మి....కొర్రపాటి నాగరాజ ఆచార్య,, సీనియర్ జర్నలిస్ట్.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నాగరాజు

అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి ఎంపీ బస్తిపాటి నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు...ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ఎంపీలు రాష్ట్రపతి తో భేటీ అయ్యారు... ఈ కార్యక్రమంలో సహచర ఎంపీ లతో కలిసి పాల్గొన్న ఎంపీ నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్ట బద్దత కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసినందు ఆమెకు ధన్యవాదాలు తెలియజేసారు..ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని రాష్ట్రపతి ముర్ముకి ఎంపీ వివరించారు...

ఉత్తేజిత దినపత్రిక

నారీ శక్తి వందన్ సమ్మేళన్ పై అవగాహన

ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 13 సి.బెళగల్

మండల పరిధిలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో,నారి శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంపై,మహిళలకు,గర్భిణీ స్త్రీలకు,ఎంపీడీవో రాణెమ్మ, సెక్టార్ సూపర్వైజర్ జరీనా భాను, ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోదీ 13 ఏప్రిల్ 2026న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ 'నారీ శక్తి వందన్ సమ్మేళన్'లో పాల్గొని ప్రసంగించారు.మహిళా రిజర్వేషన్ బిల్లు ('నారీ శక్తి వందన్ అధినియం') ద్వారా చట్టసభల్లో మహిళలకు 33% (మూడింట ఒక వంతు) సీట్ల కల్పనను 2029 నాటికి అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ చట్టం మహిళల రాజకీయ సాధికారతకు మరియు దేశాభివృద్ధిలో వారి భాగస్వామ్యానికి కొత్త శకమని ఆయన పేర్కొన్నారు.ప్రధాన ఉద్దేశం: 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ బిల్లు) గురించి చర్చించడం, మహిళల సాధికారతను ప్రోత్సహించడం.21వ శతాబ్దం మహిళలదని, వారి భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని మోదీ అన్నారు.ఏప్రిల్ 16 నుండి పార్లమెంట్లో ఈ బిల్లుపై విస్తృత చర్చలు జరగనున్నాయి.ఈ చట్టం నిర్ణయం తీసుకునే ప్రక్రియలలో మహిళల ప్రాతినిధ్యాన్ని మెరుగుపరుస్తుందని,ఈ సమ్మేళనం,పంచాయతీల నుండి పార్లమెంట్ వరకు అన్ని స్థాయిలలో మహిళల నాయకత్వ పాత్రను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని మహిళలకు వీడియో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఫోషణ్ పక్వాడ పోస్టర్తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణమ్మ, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, సూపర్వైజర్లు జరీనా భాను, రాజమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధే కూటమి లక్ష్యం

- టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్

నందవరం ఉత్తేజిత న్యూస్

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో సోమవారం ఎన్టీఆర్ సుజల సురక్షిత త్రాగు నీటి యూనిట్ ఎంపీడీఓ పుల్లయ్య,ఆడబ్లుఎస్ ఏ ఈ బాలకృష్ణ తో కలసి టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలం అభివృద్ధి చెందిందని తెలిపారు. అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమం కొరకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.మండలంలో సురక్షిత త్రాగునీరు అందించడానికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు.మండలం,మరియు వివిధ గ్రామాలలో సురక్షిత త్రాగునీరు అందించడానికి ఎన్టీఆర్ సుజల పథకాన్ని ప్రారంభించామని తెలిపారు.గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ ప్రజలు త్రాగునీటితో శతాబ్దాలు కాలంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వారు పాడుతున్న తాగునీటి కష్టాలను తీర్చిందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించడానికి సురక్షితమైన త్రాగునీరు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు.త్రాగునీటిని ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.వీధిలో తాగునీటి సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని గ్రామస్తులు తెలిపారు.సుమారుగా రెండు కిలోమీటర్లు సైకిళ్లు, స్కూటర్ల పై వెళ్లి త్రాగడానికి నీరు
తెచ్చుకునే వాళ్లమని చెప్పారు.ఎట్టకేలకి మా సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని ఆనందం వ్యక్తం చేశారు. త్రాగునీటిని అందించిన ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డికి,మాధవరావు దేశాయ్ కు, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి గ్రామ అధ్యక్షులు భీమశేఖర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నాగరాజ్,డీలర్ నరసింహులు,40 బూత్ ఇంచార్జ్ అజయ్,గారకాయల బతకన్నా,నరసన్న ,బండారి రాజు,బండారి తిప్పురాజు,సాతర్ల డిష్ దాష్,తెలుగు ఈరన్న,చాకలి మల్లికార్జున,చాకలి వెంకటేష్, నజీర్,చాంద్ బాషా,వలి,గ్రామస్తులు పాల్గొన్నారు.

బెంగళూరు బోర్డు పరీక్షల్లో పాములపాడు విద్యార్థిని ప్రతిభ

ఆత్మకూరు ఉట్టేజిత

.గ్రామీణ విద్యార్థి రాయపాటి.రాగ జ్ఞాపిక కు డిస్టింక్షన్ ఎలక్ట్రానిక్స్లో 100/100 మార్కులు
పాములపాడు–
నంద్యాల జిల్లాలోని, పాములపాడు గ్రామానికి చెందిన రాయపాటి రాఘజ్ఞపిక కర్ణాటక ప్రీ–యూనివర్సిటీ బోర్డు పరీక్షల్లో అసాధారణ ప్రతిభ కనబరిచారు
బెంగళూరులోని ప్రతిష్టాత్మక మౌంట్ కార్మల్ పీ యు కాలేజీలో పి.సి.ఎం.ఈ కోర్స్ లో ఫిజిక్స్ , కెమిస్ట్రీ , మాథమాటిక్స్ , ఎలక్ట్రానిక్స్ కోర్సు చదువుతున్న రాగ జ్ఞాపిక, బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో తన మేధస్సును చాటుకున్నారు.
కర్ణాటక ప్రీ యూనివర్సిటీఎబోర్డు ఎగ్జామ్స్ లో విజయకేతనం ఎగురవేశారు
ఎలక్ట్రానిక్స్ లో 100/100 పర్ఫెక్ట్ స్కోరు సాధించి గ్రామీణ విద్యార్థులు సైతం నగర ప్రాంత విద్యార్థులతో పోటీ పడి చదువగలమని 91% తో
547/600 మార్కులు సాధించి నిరూపించారు.
గ్రామీణ ప్రాంతం నుండి నగర విద్యార్థులకు ధీటుగా రాణిస్తూ ఎలక్ట్రానిక్స్ వంటి క్లిష్టమైన సబ్జెక్టులో 91%తో నూటికి నూరు మార్కులు సాధించడం విశేషం.
అభినందనల జల్లు
రాగ జ్ఞపిక సాధించిన ఈ విజయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. శ్రీ వివేకానంద విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్, తల్లిదండ్రులు రాయపాటి గోపాల్ – రాయపాటి.శ్రీదేవి లు, మండల విద్యాధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, సామాజికవేత్తలు అభినందించారు.
ముఖ్యంగా ఆమె బెంగుళూరు లో డిస్టిక్షన్ సాధించి పునాది వేసిన బెంగళూరు మౌంట్ కార్మేల్ ప్రీ యూనివర్సిటీ లో పి.సి.ఎమ్.ఈ. ఎలక్ట్రానిక్స్ ఉపాధ్యాయులు స్మితాపాల్, పావన, లత, రేస్మా, అమృత, జోష్ణ, కవిత, రోజ్ మేరీ, సుజాత ఉపాధ్యాయ బృందం ప్రోత్సాహం వల్లే పిసియం ఈ ప్రి యూనివర్సిటీ ఎగ్జామ్స్ లో డిస్టిక్షన్ సాధించానని పాములపాడు విద్యార్థి రాయపాటి రాగ జ్ఞాపిక ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదములు తెలిపారు. ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్స్ సబ్జెక్టులో 100/100 సాధించడానికి ఎంతో ప్రోత్సాహం అందించిన స్మితా పాల్ కు ఎప్పటికి మర్చిపోలేని జ్ఞాపకమని విద్యార్థి రాగ జ్ఞాపిక విద్యా స్ఫూర్తిని వ్యక్తం చేసారు. పాములపాడు శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం బాలకృష్ణమ్మ , షాజహాన్, సురేంద్ర, నారాయణ, హబీయిల్లా, రామస్వామి, విజయ్, జయలక్ష్మమ్మ, పుష్ప, రాణి కళావతి, గాయత్రీ, శ్రీలక్ష్మి పాఠశాల సిబ్బంది విద్యార్థిని ప్రత్యేకంగా అభినందిస్తూ, రాగ జ్ఞపిక భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
"లక్ష్యం స్పష్టంగా ఉంటే భౌగోళిక సరిహద్దులు అడ్డంకి కావని రాగ జ్ఞాపిక నిరూపించింది.
ఎలక్ట్రానిక్స్లో 100/100 మార్కులు,
మొత్తం 547/600 మార్కులు
బెంగళూరు మౌంట్ కార్మల్ కాలేజీలో చదువుతూ, బెంగుళూరు మౌంట్ కార్మల్ పి యూ కాలేజ్ టాప్–5 లో 91% మార్కులతో నిలిచారు. మండల విద్యాధికారులు,
సామాజికవేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు రాగ జ్ఞాపికకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

తోట పంటలకు ప్రభుత్వం కల్పించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:-

ఆత్మకూరు ఉట్టేజిత

కె.చందన (ఆత్మకూరు హార్టికల్చర్ ఆ ఎ . ీ ్ ం) . . పాములపాడు :–ఆత్మకూరు హార్టికల్చర్ ఆఫీసర్ కె.చందన పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామంలో ఉన్న అరటి పంటను సందర్శించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారిణి కే.చందన మాట్లాడుతూ అరటి ఎంతో లాభదాయకమైన పంట అని, ప్రభుత్వం టిష్యూ కల్చర్ అరటికి హెక్టారుకు 70 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తోందని, రైతులందరూ ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆత్మకూరు డివిజన్లోని ఎస్సీ ఎస్టీ రైతులకి కూడా ఇది ఎంతో మంచి అవకాశం అని తెలిపారు. అరటిపంట వేసే ముందర ముఖ్యంగా మట్టి పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. నీటి నీటి వసతి ఉన్న రైతులు డ్రిప్ ద్వారా ఈ పంటని పండించుకోవడానికి ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోందన్నారు. అరటి గెలలకు కవర్లు (బనానా స్లీవ్స్) తొడగడానికి హెక్టార్ కి 15000 రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. అరటి లో సిగటోక మొదలగు తెగుళ్లు రాకుండా కాపాడుకుంటే ఎగుమతులు చేసి మంచి ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. బొప్పాయి, దానిమ్మ, మామిడి, జామ, అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ తదితర పంటలకు కూడా ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోందన్నారు. రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

వివోఏల(యానిమీటర్ల)నిరసన

ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 13 సి.బెళగల్

మండల పరిధిలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రాష్ట్ర సిఐటియు పిలుపుమేరకు, జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి ఈ సుంకన్న ఆధ్వర్యంలో, మండలంలో వెలుగు యానిమేటర్లతో, వారి సమస్యలపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇ.సుంకన్న మాట్లాడుతూ, వెలుగు యానిమేటర్లను వెంటాడుతున్న,మొబైల్ బుక్ కీపింగ్ ఫేస్ రికగ్నిషన్ రద్దు చేయాలని,అభయస్తం డబ్బులు, స్వాలంబన డబ్బులు,స్త్రీనిధి రెండు సంవత్సరాల ఇన్సెంటివ్,కనీస వేతనం 26,000 ఇవ్వాలని,వివోఏలకు సీసీలు ప్రమోషన్ ఇవ్వాలని వివోఏలకు హెచ్ఆర్ పాలసీవ్వాలని,పొదుపు లక్ష్మి గ్రూపు ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు అమలు చేయాలని,10 లక్షల వరకు వడ్డీ రాయితీలు,వివోఏలకు మొబైల్ ఫోను సిమ్ కార్డు రీఛార్జ్ చేయాలని మండల వివోఏలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో.జిల్లా వివోఏ అధ్యక్షులు.బి.రంగన్న, జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి ఇ.సుంకన్న, మండలం వివోఏల,అధ్యక్షులు సృజన,మండల వివోఏ గౌరవ అధ్యక్షులు జి.వి కుమార్, మరియు పొదుపు లక్ష్మి మహిళలు వివోఏలు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు అందరూ తప్పనిసరిగా బడిలో చేరాలి

తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 13:

తిరుపతి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న "మన సంకల్పం -- విద్యా ప్రగతి" ఎన్రోల్మెంట్ డ్రైవ్కు సంబంధించిన కరపత్రాన్ని తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ తో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా సంస్కరణలు, డిజిటల్ విద్యా విధానాలు, మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. "మన సంకల్పం -- విద్యా ప్రగతి" కార్యక్రమం ద్వారా జిల్లాలో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా వాతావరణం, ఆధునిక సౌకర్యాలు, మరియు సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి, తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రోత్సహించడం ఈ డ్రైవ్ ప్రధాన లక్ష్యం అని తెలియపరచలన్నారు.

వడ్ల రామాపురం రాస్తా డంపింగ్ యార్డ్ సమీపంలో ఆటో బైకు ఢీకొనటంతో ఒకరికి తీవ్రమైన గాయాలు.

ఆత్మకూరు ఉట్టేజిత

బాధితుని 108 సహాయంతో ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలింపు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఏబీఎం పాలెం వద్ద రామాపురం రస్తా డంపింగ్ యార్డ్ వద్ద చెరుకు రసం వ్యర్థాలను సేకరించుకొని డంపింగ్ చేస్తున్న ఆటో, బైకు ఢీకొనటంతో గణేష్ రెడ్డి అనే యువకుడికి మోకాళ్లపై తీవ్రమైన గాయాల కు గురయ్యారు. డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న పొగ ద్వారా వాహనాలు కనిపించకపోవడంతో యాక్సిడెంట్ జరిగిందని స్థానికులు వాపోయారు. ఆత్మకూరు మున్సిపాలిటీ అధికారులకు డంపింగ్ యార్డ్ వద్ద రామాపురం రస్తాలో ఉండటం వల్ల ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని తెలియజేసినప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మనుషుల ప్రాణాలు అంటే విలువ లేదా అని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ నుండి వెలబడుతున్న పొగ ద్వారా శ్వాసకోశ వ్యాధుల గురవుతున్నామని యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఎన్నో మార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవటం లేదని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ని తొలగించాలని, ప్రమాదాలు జరిగి మనుషుల ప్రాణాలు పోకముందే వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

రేణిగుంటను ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలి..

రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 13.

రేణిగుంట పట్టణం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతూ, భవిష్యత్తులో కీలక కేంద్రంగా ఎదగగల సామర్థ్యం ఉన్న ప్రాంతమని పట్టణ యువ నాయకుడు ఎంజీ రెడ్డి తెలిపారు. ఇక్కడ ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రముఖ రైల్వే జంక్షన్, అలాగే విస్తరిస్తున్న పారిశ్రామిక మండలి కారణంగా ఈ ప్రాంతం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. రవాణా, పారిశ్రామిక మరియు వాణిజ్య రంగాల్లో ఉన్న ఈ బలమైన మౌలిక వసతులు రేణిగుంటను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని అన్నారు.
?అదేవిధంగా రేణిగుంట పరిసర ప్రాంతాల్లో సాంకేతిక మరియు వైద్య కళాశాలలు విస్తృతంగా ఉండటం వల్ల విద్యా, ఆరోగ్య రంగాల్లో కూడా ఈ ప్రాంతం వేగంగా పురోగమిస్తోందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులకు, ప్రజలకు మెరుగైన అవకాశాలు, సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు.
?ముఖ్యంగా రేణిగుంటలో పెరుగుతున్న జనాభాను అధికారులు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. విస్తరిస్తున్న నగరీకరణ దృష్ట్యా ఈ ప్రాంతానికి ప్రత్యేక పరిపాలనా ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో, రేణిగుంటను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని అర్హతలు ఈ ప్రాంతానికి ఉన్నాయని, అధికారులు దీనిపై సమగ్రంగా పరిశీలన జరపాలని విజ్ఞప్తి చేశారు.
?ఎంజీ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే జంక్షన్, పారిశ్రామిక మండలితో పాటు విద్యా, వైద్య రంగాల్లో ఉన్న వసతులు, పెరుగుతున్న జనాభా వంటి అంశాలన్నీ రేణిగుంటను స్వతంత్ర నియోజకవర్గంగా మార్చడానికి తగిన కారణాలని స్పష్టం చేశారు. తగిన గుర్తింపు, పరిపాలనా దృష్టి ఉంటే ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని, ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

వడ్ల రామాపురం రాస్తా డంపింగ్ యార్డ్ సమీపంలో ఆటో బైకు ఢీకొనటంతో ఒకరికి తీవ్రమైన గాయాలు.

ఆత్మకూరు ఉట్టేజిత

బాధితుని 108 సహాయంతో ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలింపు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఏబీఎం పాలెం వద్ద రామాపురం రస్తా డంపింగ్ యార్డ్ వద్ద చెరుకు రసం వ్యర్థాలను సేకరించుకొని డంపింగ్ చేస్తున్న ఆటో, బైకు ఢీకొనటంతో గణేష్ రెడ్డి అనే యువకుడికి మోకాళ్లపై తీవ్రమైన గాయాల కు గురయ్యారు. డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న పొగ ద్వారా వాహనాలు కనిపించకపోవడంతో యాక్సిడెంట్ జరిగిందని స్థానికులు వాపోయారు. ఆత్మకూరు మున్సిపాలిటీ అధికారులకు డంపింగ్ యార్డ్ వద్ద రామాపురం రస్తాలో ఉండటం వల్ల ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని తెలియజేసినప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మనుషుల ప్రాణాలు అంటే విలువ లేదా అని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ నుండి వెలబడుతున్న పొగ ద్వారా శ్వాసకోశ వ్యాధుల గురవుతున్నామని యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఎన్నో మార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవటం లేదని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ని తొలగించాలని, ప్రమాదాలు జరిగి మనుషుల ప్రాణాలు పోకముందే వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

రేణిగుంట రైల్వే గ్రౌండ్లో ఫుట్బాల్ జోరు..

లక్ష రూపాయల నగదు బహుమతి గెలుచుకునే ఛాన్స్!....జూన్ 5 నుంచి సౌత్ ఇండియన్ 7o టోర్నీ!...

రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 13.

క్రీడాభిమానుల ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సౌత్ ఇండియన్ 7 వ ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహణకు తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో స్థానిక ఇండియన్ రైల్వే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జూన్ 5, 6, 7 తేదీలలో ఈ పోటీలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.రేణిగుంట రైల్వే స్టేషన్ వెనుక భాగంలో ఉన్న రైల్వే ఇన్స్టిట్యూట్ గ్రౌండ్ ఈ భారీ క్రీడా సమరానికి వేదిక కానుంది. దాదాపు అర్ధ శతాబ్దం నుండి సాగుతున్న ఈ టోర్నమెంట్కు ఉన్న క్రేజ్ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి మరిన్ని హంగులతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రతినిధి మునిరత్నం (బాబు) మాట్లాడుతూ.. ప్రతిభ ఉన్న ప్రతి క్రీడాకారుడికి ఈ ఓపెన్ టోర్నమెంట్ ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు.గతానుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది ఎటువంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఆట కోసమే కాకుండా, క్రీడాకారుల ప్రోత్సాహం కోసం భారీ స్థాయిలో బహుమతులను ప్రకటించడం ఈ టోర్నీ ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు.టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు నగదు పురస్కారాలు ప్రథమ
బహుమతి: ?1,00,000 (ఒక లక్ష రూపాయలు),ద్వితీయ బహుమతి: ?80,000,తృతీయ బహుమతి: ?3,0000,నాల్గవ బహుమతి: ?2,0000,వీటితో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు వ్యక్తిగత బహుమతులు కూడా అందజేయనున్నారు.దూర ప్రాంతాల నుండి వచ్చే జట్ల కోసం నిర్వాహకులు ప్రత్యేకంగా
బోర్డింగ్ లాడ్జింగ్ (వసతి, భోజన) సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఆసక్తి కలిగిన ఫుట్బాల్ జట్లు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం రిజిస్ట్రేషన్ల కోసం 9949298357 అనే నంబర్ను సంప్రదించాలని మునిరత్నం విజ్ఞప్తి చేశారు.స్థానిక జనాదరణ మెండుగా ఉన్న ఈ టోర్నీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉత్తేజిత దినపత్రిక

ఆత్మరక్షణలో కాంగ్రెస్ !



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ÷ాజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శు క్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి. వీటిపై నిజాలు చెప్పాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది.

క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సహం అవసరం..

అంతర్జాతీయ క్రీడాకారులుగా రానించాలి.. కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్‌కు ఊపు.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

విజయవాడ:క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాన్ని అందిపుచ్చకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా రానించేందుకు కృషి చేయాలని వాటర్ స్పోర్ట్స్ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

వాటర్ స్పోర్ట్స్‌లో యువతను ప్రోత్సహించేందుకు జిల్లా క్రీడా సంస్థ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ పోటీలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానదీ తీర ప్రాంతంలో నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ యువక్రీడాకారులలో నూతన ఉత్సహాన్ని నింపడంతో పాటు పర్యాటకులకు వినోదాన్ని అందించడం అభిందనీయమన్నారు. వినోదంతో కూడిన సాహస క్రీడాలపై యువతలో అశక్తి పెంచేందుకు వాటర్ స్పోర్ట్స్ ఎంతో దోహదపడుతాయన్నారు. జెట్ స్కీయింగ్, బనానా రైడ్స్, కయాకింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో పాల్గొనడంతో పాటు పోటీలను విక్షించేందుకు సందర్శకులు భారీగా తరలిరావడం శుభపరిణామమన్నారు. చిరువ్యాపారస్తులకు ఇది ఒక మంచి అవకాశంగా మారిందన్నారు. వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ఊతం ఇవ్వనుందని అయితే పర్యావరణ పరిరక్షణ, నదీ నీటి కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని వాటర్ స్పోర్ట్స్ కార్యకలాపాలను ప్రవేశపెట్టి, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. శాప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎస్. భరణి మాట్లాడుతూ క్రీడాకారులు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నదీ తీర ప్రాంతాలలో జల క్రీడలు నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. జల క్రీడలలో రాష్ట్రాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోటీలలో 275 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని క్రీడా కోర్చులు మేనేజర్లు విజయవంతంగా పోటీలను నిర్వహించడంలో భాగస్వామం కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, కయాకింగ్ కనోయింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బలరామ్‌నాయుడు, చైర్మన్ ప్రదీప్‌నాయుడు, జిల్లా అధ్యక్షుడు జగదీష్, కార్యదర్శి కనకరావు, రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కాకాని తరుణ్, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

భారీ బందోబస్తు మధ్య ఆక్రమణ కూల్చివేత

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుతోంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు వెలిశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టింది. 863 ఎకరాల భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇక్కడ యథాతథ స్థితిని కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోకుండా నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని తొలగిస్తోంది. ఐలాపురం తండాలో కానీ, గ్రామంలోని నివాస గృహాల జోలికి కానీ వెళ్లకుండా చర్యలు చేపట్టినట్లు హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. కేవలం అక్రమంగా నిర్మించిన భారీ కట్టడాలు, ఖాళీ స్థలాల స్వాధీనంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. 1998 నుంచి 'స్టేటస్ కో' కొనసాగించాలని కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, వాటిని ఖాతరు చేయకుండా ముఖిమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా నేలమట్టం చేసింది. అలాగే అతని సోదరుడు అజీమ్ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా అధికారులు
తొలంచారు. ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే అనేక నివాసాలు వెలిశాయి. మిగిలి ఉన్న 860 ఎకరాల ఖాళీ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్ల పైమాటే ఉందని అంచనా. కూల్చివేతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు.

మా పోరాటం వల్లనే రైల్వేజోన్ వచ్చింది

శిక్ష కేసును హైకోర్టులో సవాల్ చేస్తా: గుడివాడ

విశాఖపట్టణం:అప్పట్లో రైల్వేజోన్ కోసం పోరాటం చేయడం వల్లే ఇప్పుడు విశాఖకు జోన్ వచ్చిందని వైకాపా నాయకుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు.విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ కేటాయించాలని కోరుతూ 2016 ఏప్రిల్‌లో అమర్‌నాథ్ ఆందోళనలు నిర్వహించారు. స్థానిక జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఈ ఘటనపై అప్పట్లో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో గుడివాడకు ఆరు నెలల జైలుశిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ.. విశాఖపట్నంలోని రెండో అదనపు ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి వరలక్ష్మి తీర్పు ఇచ్చారు. విచారణ పూర్తవడంతో, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి మాజీ మంత్రికి శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. దిగువ న్యాయస్థానం వెలువరించిన తీర్పుపై హైకోర్టులో అప్పీలుకు వెళ్తానని అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఇది ప్రజల కోసం చేసిన పోరాటమని అన్నారు.

న్యాయవాదికి బెదరింపులు

గాయని మంగ్లీ తదితరులపై కేసు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఫోక్ సాంగ్స్‌తో విశేష గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ గాయని మంగ్లీ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు సేకరించి మోసం చేయడం, అలాగే న్యాయవాదిని బెదిరించడం వంటి ఆరోపణలపై ఆమెపై కేసు నమోదవడం సంచలనంగా మారింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, మంగ్లీ, ఆమె సోదరుడు శివ మరియు మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అయితే, కాలం గడుస్తున్నా ఎటువంటి లాభాలు ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పెట్టుబడిగా ఇచ్చిన అసలు డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆందోళన చెందుతూ న్యాయం కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో న్యాయవాది జోక్యం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. బాధితుల తరపున డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా, మంగ్లీ మరియు ఆమె బృందం నుంచి బెదిరింపులు వచ్చాయని సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా, ఈ కేసులో దర్శకుడు వేణు ఊడుగుల పేరు కూడా వెలుగులోకి రావడం గమనార్హం. మంగ్లీ, శివ, వేణు ఊడుగుల కలిసి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించారని, తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని హెచ్చరించారని న్యాయవాది ఆరోపించారు.

వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక

అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ
విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, క్షిఖలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ంఖఖ్గ ÷ల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు.

నియోజకవర్గానికో మీడియా హౌజ్

అంబాజీపేట ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించిన ఎంపి

అంబాజీపేట: ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మీడియా హౌస్ నిర్మిస్తామని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి అనేక సమస్యల పరిష్కారానికి దిక్సూచి వంటి వారని మీడియా ప్రతినిధులను కొనియాడారు. ది అసోసియేషన్ ఆఫ్ జర్నలిస్టు అంబాజీపేట ప్రెస్ క్లబ్ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పళ్ళ సూర్యప్రకాశరావు(బాబ్జి) అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ హరీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విలేకరులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సమాజంలో సుస్థిర పరిస్థితులకు మీడియా పాత్ర మరింత కీలకమని ఎంపీ గుర్తు చేశారు. మీడియా అక్రెడిటేషన్, రైల్వే పాస్ తదితర సదుపాయాల గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. తన తండ్రి బాలయోగిపై చూపిన అభిమానం, ఆదరణ నాపై కూడా చూపాలని ఈ సందర్భంగా జర్నలిస్టు లను కోరారు. అనంతరం పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేకరులు సమాంతరంగా పనిచేసినప్పుడే సంఘంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవన్నారు.తన నియోజకవర్గంలో కొంత మంది విలేకరులు తనపై బురద చ్లలె ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాలను నిర్భయంగా తెలిపే పత్రికలకు, వాస్తవాలను ఎటువంటి పక్షపాతం లేకుండా ఉన్నది ఉన్నట్లు రాసే జర్నలిస్టులకు సమాజంలో దానంతట అదే గుర్తింపు ఉంటుందని ఎంఎల్ఏ గుర్తు చేశారు. పి.గన్నవరం అక్విడెక్ట్ రిపేర్ల విషయంలో పలు నిందారోపణలు చేస్తూ పలు వార్తలను కొందరు రాయడం తగదన్నారు.

వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

ఫూలే జయంతి సందర్భంగా కెసిఆర్ ఘన నివాళి

హైదరాబాద్: వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా ఫూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు ఫూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి ఫూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా ఫూలే అని కొనియాడారు. ఫూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు.

ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!

అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అరెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయడం మర్చిపోకండి.

రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..! తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ఫ్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి.

ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..



సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..



చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్తా రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.

సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.

గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.

జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

గుండెకు చాలా మంచిది

ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూవారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడుతుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్న చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.



గుండెకు మంచిది..

ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దపేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.

ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్తా లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు. వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో

వదులైన బట్టలు వేసుకుంటే..

చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాట్స్‌ని కాస్తా టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది. కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.

లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.

లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

పెళ్ళికి ముందు ఈ పనులు చేయాల్సిందే..

పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి.

ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.

సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.

రూ.5 లక్షలకు రూ.10 లక్షలు.. వడ్డీ, టెన్యూర్

కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పోస్టాఫీసు ద్వారా అందిస్తోన్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ఒకటి. ఇందులో మీ పెట్టుబడి 10 ఏళ్లలోపే రెండింతలు అవుతుంది. అంటే రూ.5 లక్షలు పెట్టిన వారికి రూ.10 లక్షలు వస్తాయి. వడ్డీ రేటు, టెన్యూర్ వంటి పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి మరి.

సామాన్య ప్రజలు సైతం పొదుపు చేసే విధంగా పోస్టాఫీసు వివిధ రకాల చిన్న మొత్తాల పొదుపు పథకాలను అందిస్తోంది. వీటికి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉండడంతో ఎలాంటి రిస్క్ అనేది ఉండదు. ఇందులో ఇన్వెస్ట్ చేయడం ద్వారా నష్టపోయే అవకాశం ఉండదు. మంచి ఆదరణ పొందుతున్న స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) ఒకటి. ప్రస్తుతం ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసినట్లయితే మీ డబ్బులు 10 ఏళ్లు నిండక ముందే రెండింతలు అయ్యేందుకు అవకాశం ఉంది. మీరు పెట్టిన డబ్బులను రెట్టింపు చేసేందుకు కిసాన్ వికాస్ పత్ర పథకానికి 115 నెలలు లేదా 9 ఏళ్ల సమయం మాత్రమే పడుతుంది.

కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ 2023.... కేంద్ర ప్రభుత్వం అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర ఒకటి. ఇది భారతీయ పోస్టాఫీసు అందిస్తున్న రిస్క్ ఫ్రీ పెట్టుబడి మార్గంగా చెప్పవచ్చు. దేశంలోని చాలా మంది ప్రజలు ఇందులో పెట్టుబడి పెడుతున్నారు. దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టాలని భావించే వారికి ఇంది మంచి స్కీమ్‌గా చెప్పవచ్చు. ఇందులో ప్రస్తుతం 7.5 శాతం మేర వడ్డీ ఇస్తోంది కేంద్రం. అయితే, మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర ఖాతాను ఒక వ్యక్తి లేదా గరిష్ఠంగా ముగ్గురు కలిసి జాయింట్ ఖాతా తీసుకోవచ్చు. మైనర్ల తరపున గార్డియన్ తెరవొచ్చు. ఈ ఖాతాను ముందస్తుగానూ క్లోజ్ చేయొచ్చు. అయితే, కేవీపీకి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కిందకు వర్తించదు. కిసాన్ వికాస్ పత్రా పెట్టుబడులు ట్యాక్స్ పరిధిలోకి వస్తాయని గుర్తుంచుకోవాలి.

మీ డబ్బులు ఎప్పటికి డబులు అవుతాయి?

కిసాన్ వికాస్ పత్ర అనేది ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం కల్పించే పథకం. ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మీ డబ్బులను రెట్టింపు చేసేందుకు 9 ఏళ్ల 7 నెలల సమయం తీసుకుంటుంది. ఉదాహరణకు మీరు రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేస్తే ప్రస్తుతం వస్తున్న వడ్డీ రేటు 7.5 శాతంతో చూసుకుంటే 9 ఏళ్ల 7 నెలలకు రూ.1 లక్ష అవుతాయి. అలాగే రూ. 5 లక్షలు ఇన్వెస్ట్ చేసినట్లయితే రూ.10 లక్షలు చేతికి వస్తాయి. 10 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత తీసుకుంటే మీకు వడ్డీ రూపంలోనే రూ.5.50 వేల వరకు వస్తాయి. అంటే మొత్తంగా రూ.10.50 లక్షలు చేతికి వస్తాయి.

77 శాతం ప్రీమియంతో లిస్టింగ్..

స్థిరమైన రెవెన్యూ, లాభాల వృద్ధితో ఆర్థికపరంగా ఆకర్షణీయమైన ట్రాక్ రికార్డును కలిగి ఉంది. ఈ క్రమంలో ఈ ఐపీఓకు మంచి స్పందన లభించింది. షేర్లను దక్కించుకునేందుకు ఇన్వెస్టర్లు బిడ్లు దాఖలు చేశారు. డామ్స్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర అంచనా ముందు నుంచే ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. ఇది భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తుంది. తక్షణం పొందే లాభాల కంటే భవిష్యత్తులో లాభాలు ఇంకా ఎక్కువగా పొందే అవకాశం ఉంటుందని స్పష్టిక ఇన్వెస్ట్‌మార్ట్ వెల్త్ హెడ్ శివాని న్యాతి తెలిపారు. అందుకే దీర్ఘకాలిక లాభాల కోసం చూసేవారు ఈ షేర్లను హోల్డ్ చేయాలని సూచించారు. అయితే స్వల్పకాలికి లభాలు పొందాలనుకుంటున్నవారు షేర్లను తక్షణమే విక్రయించుకోవచ్చని తెలిపారు. డామ్స్ ఇండస్ట్రీస్ దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయంగా 40 పైగా దేశాల్లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ డామ్స్ కింద అనేక రకాల స్టేషనరీ,ఆర్ట్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. 2023 ఆర్థిక ఏడాదిలో కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 41 శాతం తగ్గి రూ. 403 కోట్లకు క్షీణించింది. ఏడాది క్రితం లాభంతో పోలిస్తే రూ. 6 కోట్ల నష్టాన్ని చవిచూసింది. జేఎం ఫైనాన్షియల్, బీఎన్ పీ పరిబాస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బ్యాంకర్లుగా వ్యవహరించాయి. ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపీఓ ఇండియా షెల్టర్ ఫైనాన్స్ షేర్లు ఇష్యూ ధర రూ.493 తో పోలిస్తే బీఎస్‌ఈలో 24.27 శాతం లాభంతో రూ.612.70 వద్ద లిస్టింగ్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో 26.77 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. లిస్టింగ్ సమయంలో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 6,236.26 కోట్లుగా నమోదైంది. ఐపీఓలో షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు 30 షేర్లపై కనీసం రూ.14,790 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన వారు లిస్టింగ్ లో ఒక్కో లాట్ పై రూ.3,591 లాభాన్ని పొందారు.

లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేశారా?

బ్యాంకులో లాకర్ తీసుకున్నారా? అయితే మీకో అలర్ట్. లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసేందుకు డిసెంబర్ 31 వరకే అవకాశం ఉంది. గడువు ముగిసేలోపు రెన్యువల్ అగ్రిమెంట్ పై సంతకం చేయాలి. లేదంటే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దేశంలోని దాదాపు అన్ని బ్యాంకులు లాకర్ సర్వీసులను ఆఫర్ చేస్తున్నాయి. కస్టమర్లు తమ విలువైన వస్తువులను ఇందులో దాచుకోవచ్చు. వాటికి బ్యాంకులు భద్రత కల్పించినందుకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకోసం కస్టమర్, బ్యాంక్ మధ్య అగ్రిమెంట్ ఉంటుంది. ఇలా బ్యాంకు లాకర్ తీసుకున్న కస్టమర్లు తమ లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్లను రెన్యువల్ చేసుకోవడానికి గడువు 2023 డిసెంబర్ 31 తో ముగుస్తుంది. 2022 డిసెంబర్ 31కు ముందు బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్

సమర్పించిన అకౌంట్ హోల్టర్స్.. రివైజ్డ్ అగ్రిమెంట్‌పై సంతకం చేసి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌లో అందజేయాలి. లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

డిసెంబర్ 31 గడువు లోపు అగ్రిమెంట్ రెన్యువల్ చేయకపోతే లాకర్‌కు యాక్సెస్ నిరాకరించవచ్చు. అదనపు ఛార్జీలు భరించాల్సి రావచ్చు. కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపరచడానికి, రెన్యువల్ ప్రాసెస్ క్రమబద్ధీకరించడానికి ఆర్‌బీఐ రివైజ్డ్ లాకర్ అగ్రిమెంట్ చేయాలని బ్యాంకులకు సూచించింది. బ్యాంకులు అగ్రిమెంట్ ఎగ్జిక్యూషన్ కోసం స్టాంప్ పేపర్లను సరఫరా చేయవచ్చు లేదా బ్రాంచ్‌ల్లో వాటిని అందుబాటులో ఉంచడానికి విక్రేతలతో ఒప్పందం చేసుకోవచ్చు. దీనివల్ల కస్టమర్లు స్టాంప్ పేపర్ల కోసం వెతకాల్సిన అవసరం ఉండదు. మరో వైపు.. అగ్రిమెంట్స్‌పై సంతకం చేయడానికి బ్యాంకులు ఇ-స్టాంప్ ఫెసిలిటీలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఇంటిగ్రేట్ చేసే అవకాశం ఉంది. కస్టమర్‌లు ఏ ప్రదేశం నుంచి అయినా డిజిటల్‌గా సైన్ చేసి అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయవచ్చు. రెండు పార్టీలు సంతకం చేసిన రెన్యూవ్డ్ అగ్రిమెంట్ నకిలీ కాపీని లాకర్ హోల్డర్‌కు అందజేస్తారు. ఒరిజినల్ బ్యాంక్ వద్ద ఉంటుంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్‌ల సేఫ్టీ, సెక్యూరిటీ నిర్ధారించే బాధ్యతను బ్యాంకులపై ఉంచింది ఆర్‌బీఐ. ప్రకృతి వైపరీత్యాలు, ఊహించని సంఘటనల సహా సేఫ్ డిపాజిట్ వాల్ట్ శ్రేయస్సుకు భంగం కలిగించే సంఘటనలను నిరోధించడానికి బ్యాంకులు తగిన చర్యలు తీసుకోవాలి. లాకర్‌లోని వస్తువులకు బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగిందని తేలితే, కస్టమర్‌కు కచ్చితంగా పరిహారం చెల్లించాలి. లాకర్ల భద్రతను నిర్ధారించడం బ్యాంకుల బాధ్యత. లాకర్ అగ్రిమెంట్‌లో లాకర్ యాక్సెస్, పరిమితుల విధానాలు ఉంటాయి. ఊహించని సంఘట నలు ఎదురైనప్పుడు బ్యాంక్ బాధ్యతను వివరిస్తాయి. లాకర్ నిర్వహణ , ఇష్యూ రిపోర్టింగ్‌కి సంబంధించి కస్టమర్ బాధ్యత లను తెలియజేస్తాయి. అధిక రక్షణను కోరుకునే కస్టమర్‌లు బ్యాంక్ అందించిన బేసిక్ లయబిలటీ కవరేజీకి మించి సప్లిమెంటరీ ఇన్సూరెన్స్ ఆప్షన్‌లను అన్వేషించవచ్చు.

రూ.1 లక్ష కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు అదరగొడుతున్నాయి. గత ఆరు నెలల్లోనే ఏకంగా 80 శాతం పెరిగాయి. దీంతో ఆ బ్యాంక్ రూ.1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ సాధించిన మూడో బ్యాంకుకో అవతరించింది. ప్రస్తుతం బ్యాంక్ షేర్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. సరికొత్త గరిష్ఠాలను తాకుతూ రికార్డులు సృష్టిస్తున్నాయి. అలాగే చాలా కంపెనీల స్టాక్‌లు కొత్త శిఖరాలను నమోదు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు సైతం రాణించాయి. భారీగా లాభపడ్డాయి. గత ఆరు నెలల కాలంలో ఈ కంపెనీ షేర్లు ఏకంగా 80 శాతం మేర పెరిగాయి. దీంతో ఈ ప్రభుత్వ బ్యాంక్ కూడా స్టాక్ మార్కెట్ లో తన పేరున రికార్డు నమోదు చేసింది. గత వారాంతం శుక్రవారం డిసెంబర్15 వ తేదీనే 1. 33 శాతం లాభపడి రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ లిస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ఘనత సాధించిన మూడో బ్యాంకుగా అవతరించింది పంజాబ్ నేషనల్ బ్యాంక్. రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాప్ మార్క్ దాటిన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పీఎన్‌బీ కన్నా ముందు దేశీయ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఉన్నాయి. ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5. 79 లక్షల కోట్లుగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా మార్కెట్ విలువ రూ. 1. 16 లక్షల కోట్లుగా ఉంది. గత కొన్ని నెలల్లో పీఎన్‌బీ షేర్లు విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత వారం చూసుకుంటే నాలుగున్నర శాతం బలపడింది. అలాగే నెల రోజులుగా చూస్తే 17 శాతం పెరిగింది. అలాగే ఆరు నెలల కాలంలో చూస్తే పీఎన్‌బీ షేర్లు 80 శాతం పెరిగాయి. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 1 . 80 లక్షలు అయ్యేది. ఈ ఆర్థిక ఏడాది 2023-24 రెండో త్రైమాసికంలో పీఎన్‌బీ ఆశాజనక ఫలితాలను ప్రకటించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 327 శాతం పెరిగి రూ. 1, 756 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో పీఎన్బీ నికర లాభం కేవలం రూ. 411. 27 కోట్లుగా ఉంది. బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. ఈ త్రైమాసికంలో బ్యాంకు స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి ఏడాది క్రితం 10. 48 శాతంగా ఉండగా.. 6. 96 శాతానికి తగ్గింది.

ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా

డొనాల్డ్ ట్రంప్‌కు షాకిస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష బరిలో ఉన్న వివేక్ రామస్వామి స్పందించారు. ఈ తీర్పును తప్పుపట్టిన వివేక్ రామస్వామి.. ట్రంప్‌కు మద్దతును ప్రకటించారు. ఒకవేళ ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్‌ను అడ్డుకుంటే తాను కూడా ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పుకుంటానని వెల్లడించారు. మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా డొనాల్డ్ ట్రంప్‌పై కొలరాడో సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి స్పందించారు. ఈ విషయంలో డొనాల్డ్ ట్రంప్‌కు వివేక్ రామస్వామి మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వివేక్ రామస్వామి తప్పుపట్టారు. రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు డొనాల్డ్ ట్రంప్‌కు అనుమతి ఇవ్వకపోతే తాను కూడా ఎన్నికల బరి నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ట్రంప్‌పై కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా వేదికగా వివేక్ రామస్వామి స్పందించారు. ఎన్నికల బ్యాలెట్ నుంచి ట్రంప్ పేరును తొలగించి ఆయనను అనుమతించకపోతే.. తాను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న ఇతర నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలా చేయని పక్షంలో ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు సమర్థించిన వారు అవుతారని తెలిపారు. ఇలాంటి తీర్పుల కారణంగా అమెరికా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివేక్ రామస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు తనపై ఇచ్చిన తీర్పుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కుట్రలో భాగమేనని ట్రంప్ మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా తనను నిలువరించేందుకు బైడెన్ చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు తనకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదని ట్రంప్ తెలిపారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని.. వచ్చే ఎన్నికల్లో తమ చేతిలో ఘోరంగా ఓడిపోతామని తెలిసి కోర్టుల ద్వారా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని ట్రంప్ మండిపడ్డారు.

అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా తీర్పు

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే ఒకసారి అగ్రరాజ్య అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్.. 2024 ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ట్రంప్‌కు అర్హత లేదంటూ కీలక తీర్పును ఇచ్చింది. అయితే ఈ తీర్పును అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కూడా కల్పించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి మరోసారి వైట్‌హౌస్‌లోకి ప్రవేశించాలని ఉవ్విళ్లూరుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. 2020లో అధ్యక్ష ఎన్నికల తర్వాత అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్‌పై దాడికి సంబంధించిన కేసులో విచారణ జరిపిన కొలరాడో సుప్రీంకోర్టు.. ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటివరకు రిపబ్లికన్ పార్టీ తరపున అభ్యర్థిత్వం పోటీ పడుతున్న వారిలో డొనాల్డ్ ట్రంప్ ముందు వరుసలో ఉండటంతో అధ్యక్ష బరిలో ఉంటానని ట్రంప్ ధీమాగా ఉన్నారు. తాజా తీర్పుతో ఆ ఆశలకు గండి పడింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్ అనర్హుడని కొలరాడో కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది.

2020 అధ్యక్ష ఎన్నికల అనంతరం క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడి డొనాల్డ్ ట్రంప్ వల్లే జరిగిందని కొలరాడో కోర్టు తెలిపింది. అప్పుడు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. ట్రంప్ ఓడిపోవడానికి ఎన్నికల కమిషన్ కారణమంటూ 2021 జనవరి 6 వ తేదీన ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. ఆ ర్యాలీ సందర్భంగా ట్రంప్ మద్దతుదారులు అమెరికా పార్లమెంట్ భవనంపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలోనే ట్రంప్ కారణంగానే క్యాపిటల్ హిల్‌పై దాడి జరిగిందని.. అందుకే ట్రంప్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఏడుగురు సభ్యుల బెంచ్ ప్రకటించింది. అమెరికాలో కొత్తగా ఎన్నికైన జో బైడెన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసను ప్రేరేపించేందుకు ట్రంప్ కుట్ర చేశారని బలమైన సాక్ష్యాలు ఉన్నట్లు తీర్పు సందర్భంగా కోర్టు వెల్లడించింది.

ఇక ఎన్నికల బ్యాలెట్ నుంచి డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించాలని కొలరాడో సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆయనకు కాస్త ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. అయితే ఈ తీర్పు కేవలం కొలరాడో రాష్ట్రం వరకు మాత్రమే పరిమితం అవుతుందని వెల్లడించింది. అంటే కేవలం కొలరాడో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించనున్నారు. అయితే మిగిలిన రాష్ట్రాలకు మాత్రం ఈ కోర్టు తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. దీంతో 2024 మార్చి 5 వ తేదీన కొలరాడోలో జరిగే రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ పేరు ఉండదు. దీంతో 2024 నవంబరు 5 వ తేదీన జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ అభ్యర్థిత్వంపై ఇది పెను ప్రభావం చూపించనుంది.

అయితే అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఒక అభ్యర్థిపై ఇలా అనర్హత పడటం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు.. ఈ తీర్పుపై అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్‌కు అవకాశం కల్పించింది. ఈ అప్పీల్‌కు వచ్చే ఏడాది జనవరి 4 వ తేదీ వరకు ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తున్నట్లు కొలరాడో సుప్రీంకోర్టు వెల్లడించింది. దీంతో కొలరాడో స్టేట్ ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేస్తారా లేదా అనే నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ అటార్నీ.. సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమైంది.

చైనాలో భారీ భూకంపం..

భారీ తీవ్రతతో సంభవించిన భూకంపం చైనాను తీవ్రంగా వణికించింది. ఈ ఘటనలో ఇప్పటికే చనిపోయిన వారి సంఖ్య వంద దాటిపోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వందలాది భవనాలు కుప్పకూలాయి. జనం ప్రాణ భయంతో పరుగులు తీసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తాజా భూకంప ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చారు.

వాయువ్య చైనాలో భూకంపం సృష్టించిన భారీ విధ్వంసంతో ఎటు చూసినా శవాలే కనిపిస్తున్నాయి. భారీ ప్రకంపనల ధాటికి కొన్ని భవనాలు దెబ్బతినగా.. మరికొన్ని భవనాలు కుప్పకూలాయి. ఆ కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్.. ప్రజలను రక్షించాలని ఆదేశాలు జారీ చేశారు.

సోమవారం అర్ధరాత్రి 11.59 గంటలకు వాయవ్య చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో భూకంపం సంభవించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.2 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

ఈ భారీ భూకంపం ధాటికి చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో ఇప్పటివరకు 111 మంది దుర్మరణం పాలైనట్లు చైనా మీడియా జిన్హువా వెల్లడించింది. మరోవైపు.. దాదాపు 200 మంది గాయపడినట్లు చైనా ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ క్రమంలోనే చైనాలో

భూకంప పరిస్థితికి సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఆలౌట్ పరిశోధన, రెస్క్యూ ఆపరేషన్లు చేసి ప్రజలను రక్షించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు తీసుకోవాల్సిన అన్ని సహాయక చర్యలను చేపట్టాలని రెస్క్యూ అధికారులను జిన్‌పింగ్ ఆదేశించారు. కూలిన భవనాల శిథిలాల కింద ఉన్నవారిని రక్షించాలని పేర్కొన్నారు. మరోవైపు.. చైనా భూకంప సహాయ ప్రధాన కార్యాలయం, అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ జాతీయ భూకంప.. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌ను గ్రేడ్ 2కు అప్‌డేట్ చేశాయి. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని చైనా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. గన్సు ప్రావిన్సులోని లాన్‌జ్హౌకు 102 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని చైనీస్ మీడియా తెలిపింది. అర్ధరాత్రి సంభవించిన ఈ భారీ భూకంపం కారణంగా పలు ఇళ్లు, రోడ్లు, ఇతర నిర్మాణాలు కొన్ని దెబ్బతిన్నాయని.. మరికొన్ని కూలిపోయాయని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. ఇక భూకంపం భయానికి జనం పారిపోతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భూ ప్రకంపనల ధాటికి ఇళ్లు, అందులోని వస్తువులు కదలడం కూడా వీడియోల్లో కనిపిస్తోంది. ఇక పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాగు నీటికి తీవ్ర కొరత ఏర్పడింది. ఇక అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నం అయింది. ఫైర్ అండ్ రెస్క్యూ డిపార్ట్‌మెంట్ 580 మంది సిబ్బందిని రంగంలోకి దింపింది. 88 ఫైర్ ఇంజన్లు, 12 సెర్చ్ అండ్ రెస్క్యూ డాగ్‌లు, ఇతర సామాగ్రిని భూకంప ప్రభావిత ప్రాంతాల్లోకి తరలించారు. స్థానిక ఉన్నతాధికారులు ప్రభావిత ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. భూకంప ప్రభావిత ప్రాంతం వైపు వెళ్లే అన్ని రకాల రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అథారిటీ వెల్లడించింది.

సీఎంని కలిసిన విజయ్

టాలీవుడ్ ప్రేమ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లిపీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. ఈ నెల 26న రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో వీరి వివాహం అత్యంత వైభవంగా జరగబోతోంది. ఉదయ్‌పూర్‌లోని ప్యాలస్ లో ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వివాహం జరగనుంది. చాలా కాలంగా ప్రేమలో ఉన్న వీరు... చివరకు కుటుంబ పెద్దల అంగీకారంతో పెళ్లపీటలు ఎక్కబోతున్నారు. ఉదయ్‌పూర్ లో వివాహానంతరం ప్రముఖుల కోసం హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పెళ్లికి సమయం దగ్గర పడుతుండటంతో... విజయ్ దేవరకొండ పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నాడు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజయ్ కలిశాడు. హైదరాబాద్ లోని రేవంత్ నివాసానికి వెళ్లి స్వయంగా పెళ్లి పత్రికను అందించాడు. తన పెళ్లికి రావాలని ఆహ్వానించాడు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండకు ముఖ్యమంత్రి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.



పోస్ట్ వైరల్

చిన్న సినిమాలను సపోర్ట్ చేయడానికి రెబల్ స్టార్ ప్రభాస్ ఎప్పుడూ ముందే ఉంటారు. టీజర్, ట్రైలర్ వంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయడమే కాకుండా, సినిమా గురించి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ తనవంతు పబ్లిసిటీ చేస్తుంటారు. సినిమా నచ్చితే వెంటనే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, సినిమాకి మరింత బజ్ తీసుకొస్తుంటారు. ఇప్పుడు లేటెస్టుగా 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీకి ప్రభాస్ ప్రశంసలు దక్కాయి. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన తాజా చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకి వచ్చింది. దీనికి యూత్ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. జీవితంలో ఎలాంటి ఆశలు లేని ఓ కుర్రాడి లైఫ్ లోకి ఓ అమ్మాయి రావడం.. ఆ అమ్మాయితో ఒకే ఇంట్లో గడపాల్సి రావడం.. ఆ తర్వాత వాళ్లిద్దరి జీవితాల్లో ఎలాంటి మార్పులొచ్చాయి? వీరి ప్రయాణం చివరకు ఎలా ముగిసింది? అనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సినిమా చూసిన ప్రభాస్.. ఇన్ స్టాగ్రామ్ వేదికగా ప్రశంసలు కురిపించారు.ప్రభాస్ తనకు 'వర్షం' సినిమాలా, సంతోష్ శోభన్ కు 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తుండిపోయే మూవీ అవుతుందని తన పోస్ట్ లో పేర్కొన్నారు. "ఇదొక లవ్లీ, బ్యూటిఫుల్ ఫిలిం. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాని నిజంగా చాలా బాగా ఎంజాయ్ చేశాను. సంతోష్ – మానస వారణాసి జోడి వండర్ ఫుల్ గా ఉంది. అశ్విన్ ఎంతో ప్రతిభావంతంగా సినిమాను తెరకెక్కించాడు. ఇలాంటి కథలను బిగ్ స్క్రీన్ పైకి తీసుకువచ్చినందుకు అజయ్, యువీ క్రియేషన్స్, మొత్తం బృందానికి అభినందనలు. నాకు 'వర్షం' సినిమా ఎలాగో, మై డియర్ సంతోష్ శోభన్‌కి 'కపుల్ ఫ్రెండ్లీ' అలా అవుతుంది" అని ప్రభాస్ తెలిపారు. ఈ పోస్ట్ సినిమాకి బూస్టప్ లా పని చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈతరం ప్రేమకథ..

దర్శకుడు డా.శైలేష్ కొలను, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ కాంబోలో సరికొత్త రొమాంటిక్ కామెడీ సినిమా తెరకెక్కనుంది. రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే అందమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను మేకర్స్ ఆవిష్కరించారు.

'ఏమో ఏమో ఇది' అనే టైటిల్ వినగానే ఉల్లాసమైన ప్రేమ భావనలు మనసులో మెదులుతున్నాయి. చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ తల్లీ కొడుకుల మధ్య సరదా సంభాషణతో ప్రారంభమవుతుంది. నవతరం ప్రేమ బంధాలు, ఆధునిక వివాహాలు వంటి అంశాలను వినోదాత్మకంగా చూపించారు. గ్లింప్స్‌లో కథానాయిక తన ప్లేలిస్ట్‌లోని అలనాటి క్లాసిక్ పాటను ఆస్వాదిస్తూ కనిపిస్తుంది. ఆ సన్నివేశం ద్వారా ఆమె లోతైన భావోద్వేగ అనుబంధాన్ని, ప్రేమను ఎంతో అందంగా ఆవిష్కరించారు. దర్శకుడు శైలేష్ కొలను హృద్యమైన, హాయిగా సాగే, సరదాగా నవ్వించే సరికొత్త ప్రేమ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అభరు పాత్రలో రోషన్ మేకా నేటి జెన్ జీ తరం ప్రేమను ఆవిష్కరించే పక్కింటి అబ్బాయి తరహా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించనున్నారు. అపూర్వ పాత్రలో ప్రీతి ముకుందన్ కనిపించనున్నారు. గ్లింప్స్‌లోనే ఆమె ఉత్సాహభరితమైన స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2026 ఆరంభంలో 'అనగనగా ఒక రాజు'తో ఘన విజయాన్ని అందుకున్న నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది.

కావేరి పాత్రలో

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. రవితేజకు ఇది 77వ సినిమా. మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తోంది. ఇటీవల రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన స్పందన లభించింది. ఆదివారం మహా శివరాత్రి శుభ సందర్భంగా హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె కావేరి పాత్రలో కనిపించనుంది. రవితేజ రగ్గడ్ లుక్‌లో ఆమె చెంపపై ప్రేమగా ముద్దుపెడుతూ కనిపించగా, ఇద్దరి మధ్య ఉన్న పోస్టర్ ఇద్దరి మధ్య ఇంటెన్స్ ను చూపిస్తుంది. ఈ లుక్ ను బట్టి చూస్తే గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా లాగా అనిపిస్తుంది.

శివ నిర్వాణ ఇంటెన్స్, ఎమోషన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్ పవర్ ఫుల్ కథని సిద్ధం చేశారు. ముఖ్యంగా తండ్రి-కూతురు అనుబంధం ఈ చిత్రానికి హైలెట్ గా ఉండబోతుంది. రవితేజ గత సినిమాలకంటే భిన్నంగ కొత్త ఎమోషనల్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించబోతున్నారు. బేబీ నక్షత్ర రవితేజ కుమార్తెగా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

భారీ విడుదల

యంగ్ హీరో సంగీత్ శోభన్ నటిస్తున్న కొత్త చిత్రం 'రాకాస'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ కీలక అప్డేట్ వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అథర్వణ భద్రకాళి పిక్చర్స్ సొంతం చేసుకుంది. అమెరికా, యూరప్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కలిపి ఏకంగా 350కి పైగా థియేటర్లలో ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఓవర్సీస్ పంపిణీలో మంచి పేరున్న ఈ సంస్థ 'రాకాస'ను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇటీవల విడుదలైన 'రాకాస' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పటివరకు 1.8 మిలియన్లకు పైగా వ్యూస్‌తో యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లోని విజువల్స్, అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. టెక్నికల్‌గా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని గ్లింప్స్ స్పష్టం చేసింది. ఈ క్రేజ్ కారణంగానే ఓవర్సీస్‌లోనూ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడింది. ట్రేడ్ వర్గాల్లోనూ ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ నెలకొంది. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి వరుస విజయాల తర్వాత సంగీత్ శోభన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'రాకాస'పై యూత్‌లో ప్రత్యేక ఆసక్తి ఉంది. ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వెబ్ సిరీస్‌ను తెరకెక్కించి విజయం అందుకున్న మానస శర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. అంతేకాకుండా, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో నటిస్తుండటం సినిమాకు అదనపు బలంగా మారింది.

ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎడిటింగ్, సౌండ్ డిజైన్ వంటి తుది మెరుగులపై చిత్ర బృందం దృష్టి సారించింది.. స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేశ్ కుమార్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా 'రాకాస' చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

తీవ్ర వ్యాఖ్యలు

టాలీవుడ్‌లో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించి, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కొద్ది మంది దర్శకుల్లో కృష్ణవంశీ ఒకరు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్‌ని ఆయన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటీవలి కాలంలో కృష్ణవంశీ జోరు తగ్గింది. మరోవైపు, ఏదైనా సినిమా విడుదల అయిన వెంటనే... రివ్యూలు వెల్లువెత్తుతున్నాయి. వాటిలో కొన్ని నెగెటివ్ రివ్యూలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి రివ్యూలు ఇచ్చే వారిపై కృష్ణవంశీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తుంటారని... ఇలాంటి వారిలో 90 శాతం మంది మూర్ఖులేనని కృష్ణవంశీ అన్నారు. టికెట్ కూడా కొనకుండా వీళ్లు ఫ్రీగా సినిమాలు చూస్తారని... వెంటనే రివ్యూలతో ప్రేక్షకులను భయపెట్టేస్తారని విమర్శించారు. వారం రోజులు ఆగితే ప్రేక్షకులు సినిమా చూస్తారని... ఈలోగానే ఆడియన్స్‌ను వీళ్లు భయపెడతారని మండిపడ్డారు. సినిమా లేకపోతే మీ బతుకే లేదు... అదే సినిమాను ఎలా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సిగ్గు అనిపించడం లేదా? అని

రంగం సిద్ధం

పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'హనుమాన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని నమోదు చేసి ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచింది. సుమారు రూ.45 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం కేవలం పది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు వసూళ్లు సాధించి భారీ విజయాన్ని అందుకుంది. లాంగ్ రన్‌లో కలెక్షన్లు రూ.300 కోట్లు దాటిపోయి పాన్ ఇండియా రేంజులో బ్లాక్‌బస్టర్ ఫలితాన్ని సాధించింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ టేకింగ్, విజన్, మైథలాజికల్ అంశాలను ఆధునిక టెక్నాలజీతో మేళవించిన తీరు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో తేజ సజ్జా తన పాత్రలో ఒదిగిపోయి అందరి ప్రశంసలు అందుకున్నారు. చిన్న సినిమాగా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌గా నిలవడం టాలీవుడ్‌కు గర్వకారణంగా మారింది. ఈ విజయోత్సాహంలోనే ఇప్పుడు అందరి దృష్టి సీక్వెల్‌గా రూపొందుతున్న' జై హనుమాన్ 'పై పడింది. హనుమంతుడి కథను మరింత విస్తృతంగా, ఆధ్యాత్మికత మరియు ఫిక్షన్ మేళవింపుతో ప్రశాంత్ వర్మ మరింత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. కన్నడ బ్లాక్‌బస్టర్ 'కాంతార' సిరీస్ ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రిషబ్ శెట్టి ఈ చిత్రంలో ఆంజనేయుడి పాత్రలో కనిపించనుండడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇప్పటికే విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో విశేష స్పందన తెచ్చుకుంది. రిషబ్ శెట్టి చాలాకాలంగా 'కాంతార 2' షూటింగ్‌లో బిజీగా ఉండటంతో 'జై హనుమాన్' ప్రారంభం ఆలస్యమైంది. మరోవైపు న్యాయ వివాదాలు, ఇతర కారణాలతో షూటింగ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే అసలు 'జై హనుమాన్' పట్టాలెక్కుతుందా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.

అయితే అయితే ఇప్పుడు పరిస్థితులు అనుకూలించడంతో షూటింగ్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 22న పవిత్ర క్షేత్రం హంపిలో ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభంకానుంది. ఆద్యంతం హనుమంతుడి నేపథ్యంలో సాగనున్న ఈ చిత్రం విజువల్, మైథలాజికల్ పరంగా మరింత బలంగా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తోంది. 'జై హనుమాన్' స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా మాటలు అందించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. బౌండ్ స్క్రిప్ట్ సిద్ధమవడంతో ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. 2024లో దీపావళి సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్‌లో ఆంజనేయుడి రూపంలో రిషబ్ శెట్టిని చూసి ప్రేక్షకులు మెస్మరైజ్ అయ్యారు ఈసారి ఆయన నటన 'కాంతార' స్థాయిని మించి ఉంటుందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో వ్యక్తమవుతోంది.

నిలిచిపోతుంది

'హే భగవాన్' చిత్రం నవ్విస్తూనే హృదయాన్ని హత్తుకుంటుంది. సుహాస్ కెరీర్‌లో ఇది అతి పెద్ద కమర్షియల్ హిట్ అవుతుంది" అని నిర్మాత వంశీ నందిపాటి అన్నారు. సుహాస్ కథా నాయకుడిగా గోపీ అచ్చర తెరకెక్కించిన చిత్రమిది. నిర్మాత బన్నీ వాస్‌తో కలసి వంశీ నందిపాటి సమర్పిస్తున్నారు. ఈ నెల 20న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా వంశీ నందిపాటి మీడియాతో మాట్లా డారు. 'ఇది పక్కా ఎంటర్‌టైన్ మెంట్ సినిమా. ఒక కొడుకు తన తండ్రిని అర్థం చేసుకునే క్రమం లో 'బిజినెస్' అనే ఎలిమెంట్ కీలకపాత్ర పోషిస్తుంది. ట్రైలర్‌లో చూపించిన ఆ బిజినెస్ ఏంటనేది ఎవరూ ఊహించలేరు. అది థియేటర్లలో చూస్తేనే కిక్ వస్తుంది.

సినిమాలో వినోదం ఎంత ఉంటుందో భావోద్వేగాలు అంతే బలంగా ఉంటాయి' అని తెలిపారు. సినిమా టైటిల్ సెన్సిటివ్‌గా ఉందని సెన్సార్ బోర్డ్ తొలుత అభ్యంతరం వ్యక్తం చేసినా, తర్వాత సమ్మతించింది. సుహాస్‌కు ఈ చిత్రంతో మంచి కమర్షియల్ విజయం దక్కుతుంది. ఆయన కెరీర్‌లో ఈ చిత్రం మైలురాయిగా నిలుస్తుంది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.